ANDHRA PRADESH
VILLAGE SECRETARIAT OFFICERS' ASSOCIATION
(Regd. 253 of 2022)
An Initiative from Panchayat Secretaries Gr-VI (Digital Assistants)
Office: 12-83/1, SANAPPA COLONY, AVILALA, TIRUPATI- 517507.
Email: support@apvsoa.org Web: https://apvsoa.org

తేది : 26 -May-2024,
తిరుపతి.

To

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ,
ప్రణాళికా శాఖ,
విజయవాడ.

విషయం : డిజిటల్ సహాయకుల స్వప్రయోజనాలతో పాటు రాష్ట్ర సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన మరియు ప్రభుత్వ వ్యూహాత్మక లేదా విధానపరమైన నిర్ణయాల్లో డేటా ఆధారిత నిర్ణయాల యొక్క ఆవశ్యకతను పరిగణిస్తూ **"ప్రణాళిక శాఖను"** గ్రామ సచివాలయాల్లో ప్రత్యక్షంగా భాగస్వామ్యం కల్పించడం మరియు **డిజిటల్ సహాయకులను ప్రణాళిక శాఖకు మార్పు** గురించి.

మహారాజ రాజశ్రీ గౌరవనీయులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రణాళికా శాఖ వారికి నమస్కరించి చేయు విన్నపం ఏమనగా !

ఆర్యా !

1. పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం, ప్రస్తుతం ప్రతీ పంచాయతీనకు పంచాయతీ కార్యదర్శి ఉన్నారు కావున, ప్రభుత్వ వనరులను, సేవలను అత్యంత సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు డిజిటల్ సహాయకులను "Panchayat/Village Planning & Statistical Officer Gr-II"గా రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి అతి కీలకమైన "ప్రణాళికా శాఖకు" బదిలీ చేసి, నైపుణ్యానికి తగిన వేతనం మరియు ప్రొబేషన్ పూర్తి కాబడి రెండేళ్ళు సర్వీసు పూర్తి చేసుకున్న వారికి , Panchayat/Village Planning & Statistical Officer Gr-I → Junior Statistical Officer → Assistant Statistical Officer గా పదోన్నతులు కల్పించి, ప్రణాళికా శాఖకు చెందిన విధులను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించేలా మరియు ప్రణాళికా శాఖకు చెందిన ఉన్నతాధికారి మాత్రమే డిజిటల్ సహాయకులకు D.D.O గా వ్యవహరించేలా గ్రామ సచివాలయాల్లో తగు సంస్కరణలు తీసుకురావాలని అభ్యర్థిస్తున్నాము.

2. మేజర్ పంచాయతీలలో ఉన్న సచివాలయాల్లో తప్పనిసరిగా పదోన్నతి కల్గిన డిజిటల్ సహాయకులను (Panchayat/Village Planning & Statistical Officer Gr-I) మాత్రమే నియమించేలా చూడాలని అభ్యర్ధిస్తున్నాము.
3. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో, ప్రతీ మండల కేంద్రానికి ఒక ప్రత్యేక భవనాన్ని కేటాయించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో "NITI Aayog" ప్రతిపాదించిన "Strategy Room" లను ఏర్పాటు చేసి, పదోన్నతి ద్వారా ఇద్దరు డిజిటల్ సహాయకులను(Panchayat/Village Planning & Statistical Officer Gr-I గా) ఈ కేంద్రాలలో భర్తీ చేసేలా చూడాలని అభ్యర్ధిస్తున్నాము.
4. ప్రస్తుతం AP Seva పోర్టల్ ద్వారా అందించే సేవలను డిజిటల్ సహాయకులకు సంబంధం లేకుండా సంబంధిత శాఖాపరమైన సచివాలయ ఉద్యోగికి పూర్తి బాధ్యతలు అప్పగించి, ప్రజలకు C.S.C యొక్క Digital Seva Portal లోని సేవలు అందించడానికి పూర్తి స్థాయిలో డిజిటల్ సహాయకులకు శిక్షణ ఇచ్చి, సేవలకు అంతరాయం లేకుండా చూడాలని మరియు ఆధార్ సేవా కేంద్రాలను ప్రతీ డిజిటల్ సహాయకులకు రొటేషన్ పద్ధతుల్లో మండలంలోని అన్నీ సచివాలయాలకు కేటాయించాలని మనవి చేస్తున్నాము.
5. నేటి తరానికి అనుగుణంగా మారుతున్న సాంకేతికత పట్ల, ప్రతీ ఉద్యోగి తను నిర్వహించే విధుల్లో ఎటువంటి ఆటంకాలు లేకుండా, అవసరమైన మరియు అనివార్యమైన సాంకేతిక పరిజ్ఞానంపై Offline పద్ధతుల్లో కనీసం వారం రోజుల పాటు, సంవత్సరానికి రెండు సార్లు ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా చూడాలని మనవి చేస్తున్నాము.
6. ఉద్యోగి లేదా ఉద్యోగి సంఘాలు తమ వ్యక్తిగత లేదా సామాజిక సమస్యలను విన్నవించుకునేందుకు తమ విధులకు/ అందించే సేవలకు అంతరాయం లేకుండా మరియు ఆర్ధికంగా నష్టపోకుండా ఉండేలా, ఎప్పటికప్పుడు లేదా ప్రతీ నెలలో కనీసం ఒక్కరోజైనా జిల్లా స్థాయి లేదా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు తను పనిచేస్తున్న కార్యాలయం నుండే e-Office ద్వారా విన్నవించేందుకు, e-Office లో ప్రభుత్వ ఉద్యోగులందరికీ Login IDs కల్పించి, ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిందిగా చూడాలని మనవి చేస్తున్నాము.
7. గ్రామ పంచాయతీలు,సచివాలయాలు, రెవెన్యూ గ్రామాల యొక్క పరిధి వేరు వేరుగా కాకుండా, జనాభా ప్రాతిపదికన ఒక వ్యవస్థను మాత్రమే ప్రామాణికంగా తీసుకునేలా రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి తగు సంస్కరణలు తీసుకురావాల్సిందిగా మనవి చేస్తున్నాము.

8. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు మరియు పట్టణాలకు సంబంధించిన వివిధ రకాల శాఖల యొక్క గణాంకాలను ప్రణాళికా శాఖ పరిధిలోకి తీసుకువచ్చి, గ్రామం, మండలం, నియోజకవర్గం, డివిజన్ మరియు జిల్లా ప్రాతిపదికన "ఆర్థిక మరియు సామాజిక ప్రగతి నివేదికలు" ప్రతీ మాసం తయారుచేసేలా చూడాలని మనవి చేస్తున్నాము.

9. రాష్ట్రం యొక్క శాస్త్ర , సాంకేతిక రంగాల అభివృద్ధిని పరిగణలోనికి తీసుకుని, భవిష్యత్తులో ప్రైవేటు రంగాలపై ఎక్కువగా ఆధారపడకుండా , I.S.R.O లాంటి సంస్థల ఆదర్శంగా, ప్రభుత్వ ఉద్యోగులే సాంకేతికంగా అత్యంత ప్రతిభావంతంగా మారేలా, **Real Time Governance Society** మరియు **Information Technology, Electronics and Communications** శాఖలలో ప్రణాళికా శాఖ సమన్వయంతో నైపుణ్యం, అనుభవం మరియు అర్హత లేదా ఉత్సుకత కల్గిన డిజిటల్ సహాయకులను ఈ శాఖలలో "డెప్యూటేషన్" పద్ధతిలో పనిచేసే అవకాశం కల్పించాలని మనవి చేస్తున్నాము.

ధన్యవాదములు.

విధేయతతో,

THATHARAM RAVI (May 26, 2024 22:31 GMT+5.5)
అధ్యక్షులు
9493702010

GUNTI MADHAVILATHA (May 26, 2024 22:22 GMT+5.5)
ఉపాధ్యక్షులు
9849855225

KRANTHI KUMAR BAVULURU (May 26, 2024 22:20 GMT+5.5)
ప్రధాన కార్యదర్శి
9491948999

RAJENDRA PRASAD P (May 26, 2024 22:18 GMT+5.5)
సంయుక్త కార్యదర్శి
7797561734

S M UDAYA KRISHNA (May 26, 2024 22:16 GMT+5.5)
కోశాధికారి
7396860051

ప్రతులు:

1. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి , PR & RD శాఖ వారికి సమాచార నిమిత్తం సమర్పించడమైనది.
2. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి , GSWS శాఖ వారికి సమాచార నిమిత్తం సమర్పించడమైనది.
3. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, I.T.E&C & RTGS శాఖ వారికి సమాచార నిమిత్తం సమర్పించడమైనది.

PRESIDENT
THATHARAM RAVI
M.Tech.,

VICE PRESIDENT
GUNTI MADHAVILATHA
M.Tech.,

GENERAL SECRETARY
KRANTHI KUMAR BAVULURU
M.Tech.,D.E.P.D.,

TREASURER
S M UDAYA KRISHNA
B.Tech.,

JOINT SECRETARIES
RAJENDRA PRASAD P
M.Tech.,
UDAY KUMAR PONKAM
M.Tech.,

ORGANIZING SECRETARIES
MUDE SIVAKUMAR NAIK
B.Tech.,
K URMILA
M.C.A.,

E C MEMBERS
G THEJESVI
M.C.A.,M.Tech.,M.Phil.,(Ph.D).,
SUDHAKAR TALIKERI
M.Tech.,
THULASINDHAN AVISETTI
B.Tech.,